ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 27 మార్చి, 2025 | పేజీలు : 06

## సూర్యాపేట ఇన్‌చార్జీ డిఎస్‌పిగా శ్రీధర్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట ఇన్ చార్జీ డిఎస్‌పిగా కోదాడ డిఎస్‌పి శ్రీధర్ రెడ్డిని నియామకం చేస్తూ జిల్లా ఎస్‌పి కె నర్సింహ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మిర్యాల మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య గౌడ్ హత్య కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టిన ప్రభుత్వం ఇక్కడ డిఎస్‌పిగా పని చేసిన రవిపై బదిలి వేటు వేసింది. హైద్రాబాద్ డిజిపి కార్యాలయానికి ఎటాచ్ చేసింది.

# సాయుధ పోరాట యోధుడు ధర్మభిక్షం







**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో సిపిఐ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ, గీతపనివారల సంఘం ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన వర్ధంతి కార్యక్రమంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ సాయుధ పోరాటంలో తనదైన శైలిలో పోరాటం చేసిన మహానుభావులు ధర్మభిక్షం అని కొనియాడారు. గీత పని వారల హక్కుల కోసం నిరంతంర శ్రమించిన శ్రమజీవి ఆయన అని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు జిల్లా సత్యం, కేతరాజు అంజయ్య, గోపగోని శేఖర్, బొడిగె బక్కశెట్టి, పానుగుల శివ, సీమ అంజయంయ, గోపగోని వెంకటేశం, బొడిగె లింగస్వామి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతిని సిపిఐ, గీతా పనివార్ల సంఘం ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతా పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పందుల యాదగిరి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, గీత పనివారాల సంఘం నాయకులు సత్తయ్య, గాలయ్య, యాదయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్** : బేస్ట్ పార్లమెంటేరియన్ కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్దంతి సందర్బంగా మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గీతా పనివారల సంఘం రాష్ట్ర సహయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం ఆధ్వర్యంలో బోమ్మగాని ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గీతా పనివార సంఘం నాయకులు గాజుల వెంకటేశం, బోలగాని లక్ష్మీ నారాయణ, తాళ్లపల్లి వెంకటయ్య, కారుపోతుల సత్యనారాయణ, దూడల కొమరయ్య, సీసా ఇస్తారి, సీసా రాములు పాల్గొన్నారు.

**ప్రజా పక్షం/చౌటుప్పల్** : మున్సిపల్ కేంద్రంలో సీపీఐ పార్టీ ఆద్వర్యంలో బొమ్మగాని ధర్మ భిక్షం 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడు ధర్మబిక్షమని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పిల్లి శంకర్, పగిళ్ల మోహన్ రెడ్డి, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, రొండి నరసింహ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/ఆత్మకూర్ (ఎం) : గౌడ పితామహుడు, బడుగు, బలహీన వర్గాల, బహుజనుల ఆశాజ్యోతి, మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మబిక్షం 14వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ధర్మబిక్షం విగ్రహానికి ఆత్మకూరు (ఎం) గ్రామ గౌడ సంఘం సొసైటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘము మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ, నారాయణ, వెంకన్న, శంకర్, నర్సయ్య, మనిదీప్, ఐలయ్య, మల్లేశం, జహంగీర్, విష్ణు, రాంబాబు, సిద్ధులు, అబ్బసాయిలు, స్వామి, శ్రీను, శేఖర్, నరేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునుగోడు:** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు నిజాంలకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు అండగా నిలిచిన ధర్మబిక్షం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను అన్నారు.బుధవారం మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు,దివంగత మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతిని సిపిఐ, గీత పని వారాలసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఉన్న ధర్మబిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొమ్మరబోయిన లాలు మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, జాజుల అంజయ్య, పోలగొని సత్యం,పాలకూరి యాదయ్య, దేశిడి యాదయ్య, పోలగొని సైదులు,పంతంగి స్వామి జాజుల స్వామి,నకరికంటి యాదయ్య, దుబ్బ ఎంకన్న, బండారు శంకర్, పులకరం ఆంజనేయులు, కట్కూరి లింగ స్వామి, కురుమూర్తి ముత్తయ్య, ఏర్పుల నరేష్ పాల్గొన్నారు.









## ఊరచెరువు కట్టకు మరమ్మతులు చేపట్టాలి

**ప్రజాపక్షం/అనంతగిరి:** ఊరచెరువు కట్టకు వెంటనే అధికారులు మరమ్మతులు చేపట్టాలని, మరమ్మతులు చేపట్టకపోతే కట్టతెగే ప్రమాదం పొంచిఉన్నదని వాయిలసింగారం గ్రామరైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామ ఊరచెరువు కట్టను రైతులు పరిశీలించి మాట్లాడారు. ఊర తూము దగ్గర దెబ్బతిన్న కట్టకు ఇంతవరకు మరమ్మతులు చేయలేదని ఆరోపించారు. అధికారులు స్పందించి చెరువు కట్టకు యుద్ధప్రతిపాదికన పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు గద్దె రామారావు, కొల్లు సుబ్బారావు, జొన్నలగడ్డ సైదులు, రేవూరి శ్రీనివాసరావు, రేవూరి సైదులు, కంటు శ్రీకాంత్, వీరబోయిన వెంకటేశ్వర్లు, చంద్రయ్య, పులకాని శ్రీను, తెలగపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణ తరగతులు



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని స్థానిక కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో జావా ప్రోగ్రామింగ్‌పై మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ట్రైనర్‌గా వచ్చినటువంటి రాకేష్ జావా ప్రోగ్రామింగ్ పై విద్యార్థులకు మంచి అవగాహన కల్పించారు. ఈ జావా ప్రోగ్రాం వల్ల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జునరావు, స్రవంతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐబిఈలో ప్రతిభ చాటిన నవీన్ కుమార్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్(ఏఐబిఈ) లో కనగల్ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన మల్లెపెల్లి యల్లయ్య, యల్లమ్మ దంపతుల కుమారుడు మల్లెపెల్లి నవీన్ కుమార్ ప్రతిభ చాటాడు.ఉస్మానియా యూనివర్శిటీ పరిధిలోని హైదరాబాద్‌లో గల మహాత్మా గాంధీ లా కళాశాలలో బీఏ,ఎల్ఎల్బీ(ఎల్ఎల్‌బి) 2024లో పూర్తి చేశాడు. ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్లో ప్రతిభను కనబర్చి మెరిట్ సర్టిఫికెట్‌ను అందుకున్నారు.ఈసందర్భంగా నవీన్ కుమార్ ప్రముఖ న్యాయవాది మేరెడ్డి నరసింహారెడ్డి,సామాజిక కార్యకర్తలు ఏపూరి దయాకర్,పొట్టిపాక నాగరాజు, అనంతుల గోవర్ధన్,ఆవుల సంపత్ కుమార్,రేవెల్లి కిరణ్ కుమార్ తదితరులు అభినందించారు.



# విద్యార్థులు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దూరం



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** విద్యార్థులు ఆన్ లైన్ బెట్టింగ్, గేమ్స్‌లకు దూరంగా ఉండాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని అనంతారం మోడల్ స్కూల్‌లో పోలీస్ కళాబృందాలతో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్ లైన్ బెట్టింగ్, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరగాళ్ళతో జాగ్రత్తగా ఉండాలన్నారు. తమ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా నెంబర్, ఎటిఎం కార్డు వివరాలు, ఓటిపి వంటి వాటిని ఇతరులకు చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీకు, మహిళలు, విద్యార్థినీలు వేదింపులపై 100కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్, ఎఎస్ఐ నికోలస్, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న గౌడ్, కానిస్టేబుల్ హరిబాబు, సైదులు, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జీ యల్లయ్య, గోపయ్య, ఈశ్వరచారి, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవోదయలో సీటు సాధించిన సాయిగాయత్రి విద్యాలయం విద్యార్థిని



**ప్రజాపక్షం/మునగాల:** జనవరిలో జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలో మునగాల మండల కేంద్రంలోని సాయిగాయత్రి విద్యాలయంలో ఐదవ తరగతి చదువుతున్న తంగేళ్లగూడెం గ్రామానికి చెందిన మొలుగూరి జెస్సికా ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సీటు కైవసం చేసుకుందని పాఠశాల చైర్మన్ అర్వపల్లి ఉషారాణి, ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్‌లు తెలిపారు. బుధవారం పాఠశాలలో నవోదయ సీటు సాధించిన విద్యార్థిని జెస్సికాను పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిగాయత్రి విద్యాలయం విద్యార్థులు భవిష్యత్‌లో మరెన్నో విజయాలు సాధిస్తారని అన్నారు. పాఠశాల కార్పోరేట్ స్థాయికి ధీటుగా విద్యను అందిస్తూ అందరికి అందుబాటులో ఉండే బడ్జెట్‌తో నడిచే పాఠశాలలో మట్టిలో మాణిక్యాలను వెలికితీసే సత్తా ఉన్న పాఠశాల అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎవో రణబోతు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు గోపాలరావు, అంజయ్య, బుచ్చిరెడ్డి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బిసిల రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించి వెంటనే జీవో విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి,జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఓయూ జేఏసీ చైర్మన్ ఎనుగంటి రాజు నేత లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని గాంధీనగర్‌లోని యాదవ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్లు బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తామన్న 42 రిజర్వేషన్లకు వెంటనే చట్టబద్ధత కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.50 సంవత్సరాల బిసిల పోరాట యోధుడు ఆర్ కృష్ణయ్య మీద కొంతమంది పగటి వేషాగాళ్లు ఆయన వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకొని ఆయననే విమర్శించే పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,గద్దె నాగరాజు నేత,బెల్లి నాగరాజు,చెల్ల కోటేష్ యాదవ్,యాదగిరిలు పాల్గొన్నారు.

# కొప్పులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డిని బుధవారం లైట్ మోటార్ వెహికిల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైట్ మోటార్ వెహికిల్ డ్రైవర్స్ క్రమశిక్షణతో తమ వృత్తిని నిర్వహించాలన్నారు. పోలీసుల సూచనలను పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. లైట్ మోటార్ వెహికిల్ డ్రైవర్ల సంక్షేమం కోసం మాజీ మంత్రి, సూర్యాపేట నియోకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గత 40 ఏళ్ళుగా పని చేస్తున్నారన్నారు. డ్రైవర్లకు ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తామన్నారు. డ్రైవర్లు ఐఎన్‌టియుసిలో సభ్యత్వం తీసుకొని సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. కొత్త బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్ ఏర్పాటు చేయడానికి డిపో మేనేజర్‌తో మాట్లాడినట్లు చెప్పారు. డ్రైవర్ల సమస్య తమ దృష్టికి తీసిసుకవస్తే కొత్త బస్టాండ్ సమీపంలో రూ.5లక్షల వ్యయంతో బాక్సు కాల్వ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నియోజకవర్గ అధ్యక్షులు జావిద్ బేగ్, మాజీ కౌన్సిలర్‌లు వేములకొండ పద్మ, గునగంటి వంశీ, మార్కెట్ డైరెక్టర్ పచ్చిపాల వెంకన్న, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పేరుమాళ్ళ ప్రవీణ్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కాసాని పాపయ్య, మాజీ అధ్యక్షులు షెక్ సిద్దిక్, కోశాధికారి షారుక్ పాల్గొన్నారు.



## సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో గోసిగట్టి గొంగడేసి ఆటపాటలతో ఉద్యమాన్ని ఉధృతం చేసిన ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర జెఎసి సభ్యులు నకిరేకంటి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 550 మంది కళాకారులకు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చిందని, నిజమైన వారికి అన్యాయం జరిగిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. మల్లేపాక లింగయ్య, చెరుకు శైలేందర్, ఆకారపు ఉపేందర్, పోలంపల్లి వినయ్, జెల్లా సువర్ణ, పాముల వెంకటేష్, మామిడి శ్రీను పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు



**ప్రజాపక్షం/కోదాడ :** ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తూ ఆటోలను నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం హెచ్చరించారు. కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలు, మినీ టాటా ఎసి వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. హైవేలో వెళ్లేటప్పుడు యూటర్న్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రజలకు ఇబ్బందిపెట్టే ఆకతాయిలపై చర్యలు తప్పవని అన్నారు. డ్రైవర్లంతా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ఖయ్యూం, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## డిపిఆర్పిజి అవార్డుకు నామినేట్ అయిన శివారెడ్డి గూడెం గ్రామపంచాయతీ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :**యాదాద్రి భువనగిరి జిల్లా నుండి డిఎఆర్పిజి అవార్డుకు భూదాన్ పోచంపల్లి మండలం నుండి శివారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ ఎంపికైనట్లు మండల పరిషత్ సీఈవో శోభారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ అధికారి నాగిరెడ్డి, డిపిఓ సునంద, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.భాస్కర్‌లు శివారెడ్డి గూడెం గ్రామపంచాయతీని సందర్శించి రికార్డులను అన్ని విభాగాలను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో రెవణపల్లిలో గర్భిణీ స్త్రీకి పండ్లు పంపిణీ చేసి ఆరోగ్యపరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ పెండ్యాల అపర్ణ గ్రామ కార్యదర్శి అధికార సిబ్బంది గ్రామస్తులు ఆమె వెంట ఉన్నారు.





## సాంబశివుడి 14వ వర్ధంతి

**ప్రజాపక్షం/వలిగొండ** : బిఆర్ఎస్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ ఉద్యమ నాయకులు కోన పురి సాంబశివుడు 14వ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామం వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెంలో స్మారక స్థూపం వద్ద నాయకులు ఆయన అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భువన గిరి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులు, అభిమానులు, జిల్లా, మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు అందజేత



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని లక్ష్మి దేవి కాల్వ గ్రామానికి చెందిన పర్రేపాటి వెంకటేష్ ప్రమాద వశాత్తు మరణించారు. వారికి భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందినటువంటి కార్యకర్త కావడంతో వెంటనే స్పందించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా|| గాదరి కిశోర్ కుమార్ వారికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలు మరియు పోస్టుమార్టం రిపోర్టులను భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపడం జరిగింది. వారికి మంజూరైన భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు రూ.2,00,000 (రెండు లక్షల రూపాయల) చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు అభినందనలు

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్** : జిల్లాలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం,నాగార్జున ప్రభుత్వ కళాశా(ఏ)యొక్క గణితశాస్త్ర విభాగం సంయుక్తంగా మార్చి 17 నుండి 22 వరకు ది మ్యాథమెటిక్స్ ట్రైనింగ్ అండ్ టాలెంట్ సెర్చ్అనే శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాయి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల(ఏ) II బిఎస్సి, ఎంఎస్‌సిఎస్ నుండి కల్లెట్ల సింధు, నేరెళ్లనందిని ,గంగాభవాని శ్రావణి విద్యార్థినిలు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ముఖ్యమైన శిక్షణా కార్యక్రమాలలో ఒకటి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫసర్ శ్రీనివాసరాజు ,గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ డి మల్లీశ్వరి,అధ్యాపకులు,కళాశాల సిబ్బంది విద్యార్థినిలను అభినందించారు.



## పిహెచ్‌సికి వాటర్ ఫిల్టర్ బహూకరణ



**ప్రజాపక్షం/మోటకొండూర్** : కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్‌రాం రెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసి మోటకొండూరు ఎస్ఐ నాగుల ఉపేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రకళ వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మంచినీటి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసినట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వైద్యాదికారి డాక్టర్ విజయ్ మాట్లాడుతూ కంది పౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యులు, రోగుల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసిన చంద్రకళ వెంకట్ రాంరెడ్డిలను, ఎస్ఐ ఉపేందర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోజేస్, ఎస్ఐ ఉపేందర్, పోలీసు సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల వ్యక్తిగత రుణమాఫీకి గైడ్‌లైన్స్ సిద్ధం పట్ల హర్షం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి చేనేత కార్మికులకు ప్రకటించిన రెండు లక్షల వ్యక్తిగత రుణమాఫీలో భాగంగా మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీకి విధి విధానాలను సిద్ధం చేసిందనీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం హామీ నెరవేరుతున్నందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండురంగం తెలిపారు. చేనేత కార్మికులు వ్యక్తిగత రుణాలు రెండు లక్షల రూపాయలు తీసుకున్న వాళ్లకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడానికి గైడ్లైన్స్ రెడ్డి చేసి కార్మికులకు బుధవారం శుభవార్త తెలిపిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కూడా చేనేత కార్మికులు తీసుకున్న వ్యక్తిగత రుణాలకు మాఫీ జరుగుతుందని ప్రభుత్వం చేనేత పరిశ్రమకు చేయూతనందిస్తున్నది అని తెలిపేందుకు ఈ నిర్ణయం శుభ పరిణామం అని ఆయన అన్నారు. చేనేత పరిశ్రమకు కార్మికుల సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ లకు చేనేత కార్మిక సంఘం ఇతర అనుబంధ సంఘాల తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యక్షులు భారత భూషణ్, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్, సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, కోశాధికారి రుద్ర సూర ప్రకాష్, డైరెక్టర్ పొట్టబత్తిని వేణు కుమార్, కటకం శ్యాము, శివరాజు, కూర పాటి భాస్కర్, హేమలత ఉన్నారు.

## నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరిలో పట్టణ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు కప్పగంతుల నాగరాజు శర్మ ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వసు నామ తెలుగు నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణా రావు మాట్లాడుతూ హిందువుల కాల పరిమాణ తెలియజేసేదే ఈ పంచాంగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల విశ్వేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు ఆకారపు రమేష్, గౌరవ సలహాదారులు పళ్లెం కృష్ణమూర్తి, దానం రామేశ్వరరావు మధు రావు, శ్యాంసుందర్రావు మణిశర్మ, పాదరాజు ఉమా శంకర్, పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు, సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి, పట్టణ ఉపాధ్యక్షులు రామగిరి కోటేశ్వర్ శర్మ పాల్గొన్నారు.

## భువనగిరిలో ఆర్ఐల బదిలీ

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బుధవారం బదిలీ అయ్యారు. భువనగిరి మండల ఆర్ఐగా పనిచేస్తున్న భద్రయ్య ఆలేరు తహసిల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆలేరులో పనిచేస్తున్న సహేదా సాహెబ్ భువనగిరికి బదిలీపై వచ్చారు. మరొక ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ఆర్ అండ్ ఆర్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ అయ్యారు. కలెక్టరేట్లో ఆర్ అండ్ ఆర్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా చేస్తున్న బలరాం భువనగిరికి బదిలీపై వచ్చారు.



## కొత్త రుణాలు అందజేస్తాం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : అర్హులైన రైతులందరికీ కొత్త రుణాలు అందజేస్తామని సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. అడ్డ గూడూర్ మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు సీఈవో వెంకటేశ్వర్లు సంఘం సభ్యుల సమీక్షంలో ఆస్తి అప్పుల నివేదికను వెల్లడించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ కొత్త రుణాలు అందజేస్తామన్నారు. అర్హులకు 80 శాతం రుణమాఫీ అయిందని, మిగతా వారికి కూడా అతి త్వరలో రుణమాఫీ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి, ఇటికాల చిరంజీవి, సహకార సంఘండైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సహకార సంఘం సభ్యులు, రైతులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలని వినతి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని, ప్రజలకు మరింత సేవ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించాలని తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన బీర్ల ఐలయ్య వీరాభిమాని కట్టెల సురేష్ యాదవ్ ప్రభుత్వానికి విన్నవించారు. యువతరం నాయకునిగా ఐలన్నకు మంత్రిగా అవకాశం లభిస్తే ఈ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని, సీఎం రేవంత్ రెడ్డి ఐలన్నకు మంత్రివర్గంలో చోటు కల్పించేలా కృషి చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, ఐలన్నను మంత్రిగా చూడాలని నియోజకవర్గం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని అన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని బిల్యానాయక్ తండాలో ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబాలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య పరామర్శించారు. ఉమ్మడి మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుగులోత్ లచ్చిరాం నాయక్ కుటుంబాన్ని, అదే తండాలో గుగులోత్ సుశీలమ్మ మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బీకు నాయక్, బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, గిద్దె కరుణాకర్, పలుగుల నవీన్ కుమార్, మేకల బాలకృష్ణ, నాంసాని సత్యనారాయణ, చిన్న నరసింహారెడ్డి, బద్దు నాయక్, నల్ల శ్రీకాంత్, యాదగిరి, శాగర్ల పరమేష్ యాదవ్ పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/మాడ్గులపల్లి:** ఎన్నికల్లో హామి ఇచ్చిన విధంగా ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందచేసి మాట్లాడారు. కార్యక్రమంలో రొండి శ్రీనివాస్, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, పాదూరి గోవర్ధని, పుల్లెంల శ్రీకర్, పతాని శ్రీను, బొమ్మకంటి అంజయ్య, ఊరుగొండ శ్రీను, అయితగాని విష్ణు, బొంగరాల వెంకటయ్య, తంగెళ్ల నాగమణి, కేసాని లక్ష్మయ్య, దేవిరెడ్డి మల్లారెడ్డి ఉన్నారు.



## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/డిండి;** డిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఏదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో 18 మంది సభ్యులతో గ్రూప్ ఏర్పడడం జరిగింది. అందులో భాగంగా బుధవారం చింతపల్లి మరియమ్మ మరణించడంతో వారి కుటుంబానికి రూ. 10వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పున్న దినేష్, శ్రీనివాసగౌడ్, ఏటి కృష్ణ, శ్రీశైలం, లక్ష్మన్, ఖయ్యూమ్, వేణుగోపాల్, మధు, రవి, శేఖర్, శ్రీను, నరేష్, రంగయ్య, ఆంజనేయులు, శైలేష్, శ్రీపతిరావు, రమేష్, సత్యం లు ఉన్నారు.

## మాజీ జెడ్పివైస్ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ ఎంఎల్‌ఏ

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల మాజీ జెడ్పి వైస్ ఎంపిపి గడ్డమీది పాండరి అనారోగ్యానికి గురికావడంతో విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎంఎల్ఏ బూడిద బిక్షమయ్యగౌడ్ బుధవారం పాండరి స్వగృహానికి వెళ్ళి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మార్కెట్ మాజీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రం పరిశీలన




**ప్రజాపక్షం/మునగాల:**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, న్యూప్రజ్ఞ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను మునగాల తహసిల్దార్ ఆంజనేయులు తనిఖీ చేశారు. విద్యార్థులు మాస్ కాపియింగ్ పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయన వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్‌దయాల్, మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ జ్యోతి ఉన్నారు.

## నాణ్యతతో సిసిరోడ్ల నిర్మాణం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి పట్టణంలో నాణ్యతతో సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మదీన మసీద్ వేనుక చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణంకు వేమన్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఏ. సిరాజ్‌ఖాన్ సిసి రోడ్ల నిర్మాణంను పర్యవేక్షించారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎంఎల్ఏ బాలునాయక్ పనిచేస్తున్నారని అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నిరంజన్, సలాం, పిల్లి సత్యనారాయణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## బకాయిలు తక్షణం నిధుల విడుదల చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ లోని డిగ్రీ కళాశాల యాజమాన్యాలకు 4 సంవత్సరాల నుండి రావాలసిన ఆర్ టి ఎఫ్, ఎం టి ఎఫ్ బకాయిలను తక్షణ నిధుల విడుదల చేయాలని నల్లగొండ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల యజమానుల అసోసియేషన్ అధ్యక్షులు మారం నాగేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మైలరిశెట్టి సైదా రావు ప్రభుత్వాని కోరారు. బుధవారం అసోసియేషన్ బృందం ఆర్‌డిఓ అశోక్ రెడ్డి ని కలసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయ పరిధి లోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు ప్రభుత్వము చెల్లించు ఫీజుల ద్వారా మాత్రమే నడుపబడుతున్న కళాశాలలకు గత 4 సంవత్సరాల నుండి ఫీజులు చెల్లించకపోవడం వలన ఒకవైపు చాలా మంది పేద విద్యార్థులు, మరో వైపు యాజమాన్యాలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. పేద మధ్య తరగతి పట్టుభద్రులైన నిరుద్యోగ యువత స్థాపించుకున్నటువంటి డిగ్రీ కళాశాలలో విద్యార్థుల దగ్గర నుండి ఎటువంటి ఫీజులు వసూలు చేయవద్దని, విద్యార్థుల ఫీజు, ఆర్ టి ఎఫ్ ద్వారా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు దరిపల్లి ప్రవీణ్, బి శంకరయ్య, సిహెచ్ సత్యం గౌడ్,ఎం వెంకటరెడ్డి,ఎన్ శంకర్ ,రాజశేఖర్ రెడ్డి ,హనుమంత్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## లక్ష్మీ నర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**ప్రజా పక్షం/మర్రిగూడ:** మర్రిగూడ మండలం అజ్జిలాపురం, నర్సింహాపురం గ్రామం లో ఉన్న శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని తిరు కళ్యాణం రథోత్సవం జరిగింది.ఆలయానికి కూత వేటు దూరంలోనే అజ్జిలాపురం బుగ్గ వాటర్ ఫాల్స్ చాలా చూడచక్కగా, ఆహ్లాదకరంగా, ఆనందంగా,వర్షకాలంలో ప్రకృతి అందాలతో పర్యాటక ప్రదేశంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం అని మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ ఏడుదొడ్ల వెంకట్ రెడ్డి, ప్రధాన ఆలయ అర్చకులు,నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు,నాయకులు ఉప్పునుతుల మల్లయ్య, ఎలిమినేటి సతీరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఉప్పునుతుల ఈశ్వర్,మాజీ సర్పంచ్ దండేటి కార్ అనసూయ అంజయ్య,ఐతపాక జంగయ్య,పాక నగేష్, జంగిలి రవి,లాలు నాయక్ పాల్గొన్నారు.



## భువనగిరి జిల్లాకు సాంబశివుని పేరు పెట్టాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :**బిఆర్ఎస్ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు,మావోయిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కొనపురి సాంబశివుడు 14 వ వర్ధంతిని బుధవారం పట్టణంలోని గడియారం సెంటర్లో గల అమరవీరుల స్థూపం దగ్గర వైఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా కోటేష్ యాదవ్ ,రాష్ట్ర సలహాదారు బెల్లి నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం, ఆదివాసి హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి జనజీవనంలోకి వచ్చిన తర్వాత కూడా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తి సాంబశివుడు అని కొనియాడారు. భువనగిరి జిల్లాకు సాంబశివుని పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యాదవ సంఘం ప్రముఖులు రాష్ట్ర నాయకులు చీర పంకజ్ యాదవ్,బొబ్బల గోపాలకృష్ణ,బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, అల్లి సుభాష్ ,గంగుల చందు వంశీ,వజ్జ రమేష్, అజయ్,డాక్టర్ అంజిబాబు యాదవ్, జంగయ్య యాదవ్,గుండెబోయిన కిరణ్, కంబాలపల్లి ఉపేందర్,నల్లబెట్టి పురుషోత్తం యాదవ్,బొమ్మరబోయిన నాగార్జున, కుంటిగొర్ల లింగయ్య యాదవ్,గుండెబోయిన సురేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** వ్యాపార సంస్థలు సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆర్‌డిఓ అశోక్ రెడ్డి అన్నారు.ది నల్లగొండ ఫైనాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని గడియారం సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్‌డిఓ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనాన్స్ అసోసియేషన్ వారు గత 23 సంవత్సరాలుగా క్లాక్ టవర్ సెంటర్లో ప్యూరిఫైడ్ వాటర్ తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రతిరోజు సుమారుగా 5000 మందికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు మంచినీరు అందిస్తూ వేసవి కాలంలో దాహార్తిని తీర్చడం అభినందనీయమని వ్యాపారమే కాకుండా సేవ చేయాలని ఆలోచన చాలా గొప్పదని ఈ సందర్భంగా నిర్వాహకుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులుకోశాధికారి మామిడి శ్రావణ్ కుమార్,గౌరవ సలహాదారులు గాదె శంకర్ రెడ్డి,నందికొండ శ్రీనివాస్,సటు నాగయ్య,లీగల్ అడ్వైజర్ అయితరాజు మోహన్, కార్యదర్శులు వల్లందాసు కోటయ్య,నందికొండ సైదులు,కార్యవర్గ సభ్యులు మిట్ట వెంకట నరసింహారెడ్డి,గంగనబోయిన లోహిత్ ,చిట్టిమల్ల జానయ్య పి మోహన్ కుమార్ చిట్టిమల్ల దశరథ ,పగిళ్ల యాదగిరి ,సురిగి వెంకటేశ్వర్లు గౌడ్ ,అయిత రాజు సైదులు అసోసియేషన్ సభ్యులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విజయపురి టౌన్ సిఐ బీసన్న బదిలీ.. నూతన సిఐగా శ్రీను నాయక్



**ప్రజాపక్షం/నందికొండ:** విజయపురి టౌన్ సిఐ బీసన్నని నల్లగొండ ఎస్‌పి ఆఫీసుకు బదిలీ చేస్తూ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ఉత్తర్వులు జారీ చేశారు అతని స్థానంలో బి. శ్రీను నాయక్ ను సిఐ గా నియమించారు. నల్లగొండ డిఎస్‌పి ఆఫీసులో సిఐగా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై విజయపురి టౌన్ సిఐ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిఐ బిసన్న మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా స్థానికంగా ఉన్న ప్రజలు తనను ఎంతగానో ఆదరించి అన్ని విషయాల్లో సహాయ సహకారాలు అందించారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఐ విషయంలో కూడా తమ సహాయ సహకారాలు అదేవిధంగా కొనసాగాలని స్థానిక ప్రజలను కోరారు.

## బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తుల ఆవేదన



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం వావిల్‌కోల్ గ్రామ పంచాయతీలోని వడ్డెరగూడెం గ్రామానికి, బ్రాహ్మణపల్లికి జర రోడ్డు వేయండి సారని వేడుకుంటున్న గ్రామాల ప్రజలు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా కావడంతో వాహనాలకు ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు. గత ప్రభుత్వంలో రోడ్డు సాంక్షన్ కావడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ఆగిపోయిందని చిన్నపాటి వర్షం వస్తే రోడ్డు మార్గాన వెళ్ళాలంటే చలా ఇబ్బంది కరంగా మారిందని ఇప్పుడైనా ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని రోడ్డు వెయ్యాలని వేడుకుంటున్నారు. రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయడంతో ఎదురెదురుగా వాహానాలు వస్తే చాలా ఇబ్బందికరంగా మారిందని. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఎల్ఏ బాలునాయక్ చొరవ తీసుకొని రోడ్డు వేయాలని గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి

**ప్రజాపక్షం/ హాలియా:** విద్యార్థులు కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకున్నట్లయితే ప్రపంచంలో ఎక్కడైనా రాణించవచ్చని అమెరికా ఇంజనీయర్ లు క్రీస్ ధరోట లు అన్నారు. బుధవారం శ్రీశైలం పుణ్యక్షేత్రం దర్శించుకుని తిరిగి ప్రయాణంలో హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే భాష పై పట్టు ఉన్నట్లతే కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాలలో తమకు సాఫ్ట్వేర్ కంపెనీలు ఉన్నాయని నైపుణ్యం కలిగిన విద్యార్థులకు తమ కంపెనీలో అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,ప్రధానోపాధ్యాయులు మొదాల రవీందర్,యన్.గోపి నాయర్,మహమ్మద్ కరీం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు.





## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ప్రజా పక్షం/ హాలియా:** గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని పేరూరు స్థానిక శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి సహకారంతో ఎన్ ఆర్ జి ఎస్ పథకం ద్వారా రూ.5 లక్షలతో జరిగే రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎస్కే గౌస్,దేవా లయ ఛైర్మన్ రిక్కల కొండారెడ్డి,నకేరే కంటి సైదులు మాదిగ,జానపాటి రామలింగయ్య యాదవ్,జానీ బాబా,జానీ భాష పసుల రవీందర్ యాదవ్, కొండూరు శోభన్ బాబు,తోట శ్రీధర్, షేక్ మదార్,మోహన్ శర్మ షేక్ అక్బర్,ఖలీల్,ఏడుకొం డలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/తిరుమలగిరిసాగర్:** మండల కేంద్రం లోని ఎస్సి కాలనీకి చెందిన ఇరిగి శ్రీను తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందగా విష యం తెలుసుకున్న పగడాల సైదులు యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి భార్య పీరమ్మ ముగ్గురు ఆడపిల్లలను ఓదార్చి పదివేల రూపాయల ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. పగడాల సైదులు యాదవ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇరిగి శ్రీను , ఇరిగి సైదయ్య, ఇరిగి నాగయ్య , అనుముల అంజయ్య, ఇరిగి వెంకట య్య , దండేం .శ్రీను, వంగూరి .పురుషోత్తం, పెద మా అంజయ్య, లింగాల గురువయ్య పాల్గొన్నారు.

## మైనర్లకు కౌన్సిలింగ్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా మోటార్ సైకిళ్ళను నడుపుతున్న మైనర్లను బుధవారం కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో ఎస్ఐ మూత్యాల రామ్మూర్తి గుర్తించి వారికి, వారి తల్లిదం డ్రులకు పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ రామ్మూర్తి మాట్లాడుతూ తల్లిదం డ్రులు వారి పిల్లలకు మోటార్ సైకిళ్ళను ఇవ్వకూడ దని అన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరైనా వాహనాలు నడి పితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

## పరీక్షా కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలో జరుగు తున్న పదవ తరగతి పరీక్షల్లో భాగంగా బుధవారం 12 పరీక్షా కేంద్రాలను డీఈవో బొల్లారం భిక్షపతి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంత వాతావ రణంలో పరీక్షలను రాయాలని, ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా చర్యలు తీసుకోవా లని సిబ్బందికి సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ కొమ్ము శ్రీను, ఎంఈవో లావూరి బాలు ఉన్నారు.

## తప్పులను సరి చేసుకోవాలంటే అక్రమ కేసులా?

**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్ :** ప్రభుత్వ వైఫల్యా లను ఎత్తి చూపినందుకే కెటిఆర్ పై అక్రమ కేసులు నమోదు చేయించారని నకిరేకల్ మాజీ శాసనస భ్యులు చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. బుధ వారం పట్టణంలోని టిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిరేకల్ లో పదో తరగతి తెలుగు పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ కేసులోని నిందితులతో తమకు సంబంధం లేకున్నా సోషల్‌మీడియా వేదికగా మా నాయకుడు కేటీఆర్ పై తప్పుడు ప్రచారం చేశా రని ఆ న్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను నిలదీ స్తున్నందుకే వారిరా జకీయ ప్రయోజనాల కోసం తప్పుడు కేసులు పెట్టించి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని ఆరోపించారు. విద్యాధికారులు పోలీసు యంత్రాంగం ఇచ్చిన సమాచారంతో ఎలాంటి విచారణ చేపట్టకుండా 20 మందిని అరెస్టు చేశారని తెలిపారు. అధికారులు చేసిన తప్పిదాలను సవరించుకోవాలని సూచనలు చేస్తే కేటీఆర్ పైన





ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయడం సరైన కాద న్నారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రోత్బలం తోనే పేపర్ లీక్ అయిందని గతంలో కూడా ఆయన అనుచరులు చేసిన అనేక అక్రమాలు ఎందుకు నిద ర్శనం అన్నారు. నకరికల్లు లో ఎవరు ఇలాంటి సాహసం చేయలేరని ఆయన అనుచరులే భయభ్రాం తులకు గురిచేసి పేపర్ ను లీకేజ్ చేశారని ఆరోపిం చారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిజమైన దోషులను గుర్తించి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరణంపై సిబిఐ విచారణ జరపాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని బిషప్ సల్మాన్ రాజు, రెవ. హజా రియా మిట్టగడప, తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్స్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరుగు సంసోన్, ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రభాకర్‌లు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల క్రైస్తవ సమాజం కోసం అలుపెరగని పోరాటం చేసిన దైవజనుడ న్నారు. వారి వారణ వార్త వింటేనే హృదయంలో బాధ కలుగుతుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ సేవకుల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయనను కావాలనే కొందరు కుట్ర పన్ని హత్య చేశారన్నారు. దీనిని ప్రమాదంగా చిత్రికరించేందుకు చూస్తున్నారని ప్రభుత్వం దీనిపై విచారణ జరిపి దోషులను కఠి నంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావే శంలో సంఘం నాయకులు జలగం జెమ్స్, మేసా దేవసహాయం, బొగ్గ అలియరాజు, బొజ్జ ప్రశాంత్ కుమార్, దయాకర్, రాజు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు డిగ్రీ, పీజీ కళాశాలలకు వెంటనే విడుదల చేయాలని స్థానిక సబ్ కలెక్టర్ డీఏవో శ్రీనివాస్‌శర్మకు బుధవారం సమర్పించిన వినతిపత్రంలో మహాత్మ గాంధీ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ, పీజీ కళాశా లల యాజమాన్య సంఘం నేతలు కోరారు. ఈ సంద ర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చెల్లించు ఫీజుల ద్వారానే మాత్రమే నడుపబడుతున్న డిగ్రీ కళాశాలలకు గత 4 సంవత్సరాల ఆర్టీఎఫ్, ఎంటీఎఫ్ చెల్లించకపోవడంతో చాలామంది పేద విద్యార్థులు, యాజమాన్యాలు అనేక రకాల ఇబ్బందు లకు గురవుతున్నారని అన్నారు. పేద, మధ్య తరగతి పట్టభద్రులైన నిరుద్యోగ యువత స్థాపించుకున్న డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల వద్ద నుంచి ఎటువంటి ఫీజులు వసూలు చేయకుండా విద్యార్థుల ఫీజు, ఆర్ టీఎఫ్ ద్వారా ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. ఆస్తులను అమ్మి తాము బతుకుతూ తమతోపాటుగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న యాజమాన్యాలు



విద్యార్థులకు విద్యాబోధన గావిస్తూ విద్యా సంవ త్సరం పూర్తయినప్పటికీ ప్రభుత్వం ఆర్టీఎఫ్, ఎంటీ ఎఫ్ చెల్లించకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు, యాజమాన్యాలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థుల, కళాశాలల యాజమాన్యాలను ఆదుకోవా లని కోరారు. కార్యక్రమంలో మహాత్మగాంధీ యూని వర్సిటీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఉపాధ్యక్షుడు మెందు వెంకటరెడ్డి, తెల్ల ధనుంజయ, కోల శ్రీనివాస్, దామెర శ్రీనాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** కాంగ్రెస్ ఎన్ని కల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని పేదల ఆధీనంలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బిఆ ర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుం దన్నారు. ఎస్ఆర్ఎస్‌పి పరిధిలో పంటలు ఎండిపో



తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ 15నెలల పాలనలో ఒకటి రెండు మాత్రమే అమలు చేసిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, యాదగిరిరావు, రాములు, సైదులు, గోపి పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**ప్రజా పక్షం/మర్రిగూడ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా మండలానికి మంజూరైన 44. కళ్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు పాక నాగేష్, మాస నీలిమ చంద్రశేఖర్, జంగిలి రవి, నేనావత్ బిచ్చ నాయక్, మాజీ ఎంపిటిసిలు బాలయ్య, శ్రీశైలం, మాల్ మార్కెట్ డైరెక్టర్లు వెంకటేష్ పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు తరలిన నాయకులు



**ప్రజాపక్షం/డిండి;** రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు బుధవారం దేవరకొండ నియోజకవర్గం నుండి నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర 3వ మహాసభలకు తరలివెళ్లారు. వారిలో రైతు సంఘం నాయ కులు మాజీ ఎంఎల్‌ఏ ఉజ్జిని యాదగిరిరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా రంగారెడ్డి, జిల్లా నాయకులు సుదర్శన్‌రెడ్డి, పాండురంగారెడ్డిలు ఉన్నారు.

## హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/చండూరు:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం చండూరు మండలంలోని చామలపల్లి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్య క్రమంలో బిజెపి చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజ నేయులు , అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి, బిజె వైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి, వరికుప్పల రవి, గుండెల యాదగిరి, నీలకంఠం గణేష్, కాటం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/చండూరు: చండూరు మున్సిపాలిటీ మరియు మండ లానికి చెందిన 52 మంది లబ్ధిదారులకు బుధవారం చండూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మీ చెక్కులను తహసీల్దార్ దశరథ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, ఏఎంసి వైస్ చర్మన్ పోలు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోటి వెంకటేశ్ యాదవ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు , సిపిఐ మండల కార్య దర్శి నల్పరాజు సతీష్ కుమార్, నల్లగంటి మల్లేశం , అబ్బనబో యిన లింగయ్య, బి. సైదులు పాల్గొన్నారు.



# తెరుచుకోని జల్లాపురం పల్లె దవాఖాన



**ప్రజాపక్షం/మానవపాడు:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు నియోజకవర్గం మానవపాడు మండలం మండల కేంద్రమునకు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామం జల్లాపురం ఈ గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకు ప్రభుత్వ వైద్యం అందించాలన్న సదుద్దేశ్యంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినప్పటికి సల్పలితాలు కానరావడం లేదు అంటున్న ప్రజలు పల్లె దవాఖాన ఈ గ్రామంలో నిర్మించి రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికి ప్రారంభోత్సవం కాకపోవడంతో రైతు సంఘం కమిటీ హాల్లోనే వైద్య సేవలు అందిస్తున్నారు. ఇక్కడ ఉన్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ప్రసన్న కుమారి వీరితో పాటు గ్రామ మహిళా ఆశ కార్యకర్తలు కూడా విధి నిర్వహణ కొనసాగిస్తున్నారు. ముందే ఎండాకాలం ఇక్కడ ఉన్న సిబ్బందికి వారి కనీస అవసరాలు త్రాగటానికి నీలు, టాయిలెట్ మూత్రశాలలు, కరెంటు సప్లయి కూడా లేని పరిస్థితిలో వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రతి రోజు ఇక్కడికి వివిధ రకాల రోగులు అరవై మంది దాకా వస్తుంటారు. ఇందులో ముఖ్యంగా మహిళల గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, జనరల్ చెకప్ కోసం బిపి, షుగర్, టిబి, క్యాన్సర్ ఈ లక్షణాలు ఉన్నవారు తమ ఆరోగ్యం చూపించుకోవడానికి వస్తుంటారు. వీరికి రక్తపరీక్షలు చెయ్యడానికి గదులు లేకపోవడంతో సరైనా వైద్య సేవలు అందించలేకపోతున్నామని వైద్య సిబ్బంది తమ బాధలను వ్యక్తపరుస్తున్నారు. ఈ ఎండాకాలంలో రోగాలు ప్రబలి వైరస్ ఫీవర్ టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ కరోనా లాంటి తదితర వ్యాధులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయం పై నమ్మకం లేకనో ఏమో రోగం వచ్చినప్పుడు ప్రైవేట్ ఆసుపత్రులలో రోగులు కిక్కిరిసి వైద్యం కోసం లక్షలకు లక్షలు ఖర్చు పెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాశాఖ అధికారి డిఎంహెచ్ఓ జిల్లా కలెక్టర్ స్పందించి జల్లాపురం గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖానాను వెంటనే ప్రారంభము చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలరని వివిధ గ్రామాల ప్రజలు స్థానికులు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు లక్కిరెడ్డి కర్ణసింహారెడ్డి, సామాజిక కార్యకర్త శాంతకుమర్ బిజెపి కార్యకర్త వడ్ల వెంకటేష్, చారి లక్ష్మయ్య , నాయిక మహేష్, డిమాండు చేస్తున్నాడు.

## గొప్ప నాయకుడు ధర్మభిక్షం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** గీత పనివారాల సంఘం వ్యవస్థాపకులు,మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని తెలంగాణ ప్రజల కోసం పనిచేశారని గీత పనివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల నిరంజన్ గౌడ్ అన్నారు.మర్రిగూడ మండల కేంద్రంలో ధర్మ బిక్షం విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ దున్నేవానికి భూమి,గీసేవానికే తాటి చెట్టు కావాలని నినాదంతో గీత కార్మికులను ప్రజలను చైతన్యం చేసి అనేక పోరాటాలు నిర్వహించా ఎమ్మెల్యేగా,ఎంపీగా ప్రజలకు ఏన్నో సేవలందించారన్నారు.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ మాట్లాడుతూ ధర్మ బిక్షం యువకులను,విద్యార్థులను పోరాటాల వైపు వచ్చే విధంగా తీర్చిదిద్దారని అన్నారు. నేటి యువజన విద్యార్థులు ఆయన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో పేద మధ్యతరగతి వర్గాలకు సేవలందించాలన్నారు.గీతా పనివారల సంఘం మండల నాయకులు అల్వాల్ నరసింహ,వల్లపు కేశవ గౌడ్,కర్నాటి శేఖర్,కర్నాటి అంజయ్య, శ్రీకాంత్,సిపిఐ మండల నాయకులు కొండ్రెడ్డి గిరి,జక్కల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి




**ప్రజాపక్షం/ ఎర్రవల్లి :** ఏఐసీసీ ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండల కేంద్రంలో బీచుపల్లి సాగర్ ఫంక్షన్ మాల్ నందు ఏర్పాటు చేసిన జైబాపుజై సంవిధాన్ జిల్లా స్థాయి సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్॥ ఎస్.ఏ. సంపత్ కుమార్, తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల (గద్దర్), రాష్ట్ర జోగులాంబ గద్వాల జిల్లా సమర్వ యకర్త క్రిస్టియన్ మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ దీపక్ జాన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ గాంధీజీ డాక్టర్ ॥ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న గ్రామ స్వరాజ్యం రాజ్యాంగ పరీరక్షణ కోరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ జిల్లా ఇన్చార్జి సరితతిరుపతయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, గద్వాల జిల్లా లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలికి సన్మానం



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని టిఆర్పిఎస్ జోగులాంబ గద్వాల జిల్లా ఆఫీస్ నందు జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి సంఘం కన్వీనర్ కోట నరసింహులు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా నియామకమైన పద్మశాలి ముద్దుబిడ్డ గద్వాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అక్కల రమా సాయిబాబా ని పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్నటువంటి పద్మశాలీలందరూ కూడా రాజకీయంగా ఎదగాలని ఒకరికొకరు పురస్పరంగా సహాయ సహకారాలు చేసుకుని రాజకీయంగా ఎదగాలని చేనేత పద్మశాలి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అందుకు పద్మశాలీ వాళ్లందరూ కూడా కలిసికట్టుగా ముందుకెళ్లాలని అవసరం ఉందని పేర్కొన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీయుల ఐక్యతతో అత్యధిక స్థానాలలో పద్మశాలి కుల బాంధవులు కైవసం చేసుకోవాల్సిన అవసరం ఉందని అందుకు అందరూ కూడా కలిసికట్టుగా సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, టీపీసీసీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు చిన్ని నాగరాజు, టిఆర్పిఎస్ నాయకులు పులిపాటి కిట్టు బావండ్ల, వెంకటేశ్, ఏర్వ రామన్న, బుదార్పు నాగరాజు, ఏర్వ రాజశేఖర్ పోతు భీమేష్, పగడాకుల శంకర్ , కోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు పూర్తి

**ప్రజాపక్షం/ ఉండవల్లి :** శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయము ఉండి లెక్కింపు బుధవారం నాడు నూట ఆరు రోజులకు సంబంధించిన లెక్కింపును ఉమ్మడి మహబూబ్ నగర్ దేవదాయ శాఖ సహాయ కమిషనర్ మధునేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. అమ్మవారి హుండీ ద్వారా 60.76.562 రూపాయలు స్వామి వారి ఉండి ద్వారా 11.79.888 వెల్లడైనట్లు అన్నదాన సత్రం హుండీ ద్వారా 38.889 రూపాయలు మొత్తం లెక్కింపు. 72.95.339 ఉండి ద్వారా ఆదాయం వచ్చినట్లు హుండీ లెక్కింపు ద్వారా ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. విదేశీ కరెన్సీ. యూఎస్ డాలర్స్ 14 మలాసియా రింగ్ ఇట్. 7 సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఉమెన్ రైతు ఒకటి మిశ్రమ బంగారు 56 గ్రాములు మిశ్రమ వెండి రెండు 22 గ్రాములు వచ్చినట్లు దేవాలయం కార్యనిర్వాణాధికారి సురేందర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ బి. నాగేశ్వర్ రెడ్డి ధర్మకార్తలు వెంకటేశ్వర్లు ఆలయ అర్చక , సిబ్బంది భక్తులు గద్వాల వనపర్తి కొత్తకోట కర్నూలుకు చెందిన వివిధ సేవా సంస్థల వారు పాల్గొన్నట్లు తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/చండూరు:** మండలంలోని బంగారిగడ్డ ఎక్స్ రోడ్డ్ వద్ద బుధవారం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో చలివేంద్రంను ఎంపిడిఓ ,గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికాధికారి బి, యాదగిరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంను దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలు, ప్రయాణికులు తమ దహర్తిని తీర్చుకొనుటకు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారిగడ్డ గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏరుకొండ కోటి, సిబ్బంది పాల్గొన్నారు.

## అంజన్న దేవాలయంలో పూజలు

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండల పరిధిలోని శ్రీశ్రీశ్రీ బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఐసీసీ కార్యదర్శి, అలంపూరు మాజీ శాసనసభ్యులు డా.ఏస్ఏ.సంపత్కుమార్, జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జి సరిత తిరుపతయ్య, తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల గద్దర్, క్రిస్టియన్ , మైనార్టీ అధ్యక్షులు దీపక్ జాన్ , జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీను, అలంపూరు మార్కెట్ యార్డు చైర్మన్ వైస్ చైర్మన్ జోగులాంబ ఆలయ ధర్మకర్తలు అలంపూరు నియోజకవర్గ ఆయా మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సంవిధాన్ అభియాన్ అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం బీచుపల్లి దగ్గర జై.బాపు, జై. భీం, జై సంవిధాన్ అభియాన్ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్దర్ కూతురు వెన్నెల ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ సరిత, దీపక్ జాన్, గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ధర్మకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సి రైతులకు ఉచిత బోర్డులు

**ప్రజాపక్షం/ ఉండవల్లి :** వ్యవసాయ భూమి ఉండి సాగు చేస్తున్న ఎస్సీ రైతులకు ఉచితంగా బోర్లు వేసుకునేందుకు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు అవకాశం ఉన్నదని మండల అభివృద్ధి అధికారి తిరుపతి అన్న ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 16 బోర్లు వచ్చినట్లు తెలిపారు. చిన్న సన్న సహకార రైతులకు మాత్రమే లభిస్తున్నట్లు వారు తెలిపారు. రైతులు పాసుబుక్కు ఎస్సీ కులం సర్టిఫికేట్ ఆధార్ తదితర వంటి సర్టిఫికెట్లు అన్నియు మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని వారు కోరారు.